క్లుప్తంగా

పశుసంక్షేమంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న వెటర్నరీ జేడీ డాక్టర్ బేబీరాణి

చీమకుర్తి: పశుసంవర్ధక శాఖ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మంగళవారం సంతనూతలపాడు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులకు పశుసంక్షేమంపై అవగాహన కల్పించారు. వెటర్నరీ జేడీ డాక్టర్ కె.బేబీరాణి, చీమకుర్తి ఏడీ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పశు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశువులను స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాలని, వాటిని హింసించకూడదని వివరించారు. అనంతరం పశువుల సంక్షేమంపై విద్యార్థులకు నిర్వహించిన క్విజ్‌లో విద్యార్థులకు బహుమతులను అందించారు. వెటర్నరీ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, హెచ్‌ఎం రామారావు, స్థానిక టీచర్‌లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భర్త మృతికి సంతాపం



భాస్కరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: మండలంలోని బూరేపల్లి మాజీ సర్పంచ్ కావూరి యలమందమ్మ భర్త అనారోగ్య కారణాలతో మృతి చెందారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున బూరేపల్లి కాలనీలో యలమందమ్మ ఇంటికి వెళ్లి భర్త భాస్కరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, రాజు పలువురు మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

24న రాష్ట్ర స్థాయి పాటల పోటీలు

ఒంగోలు టౌన్: సరిగమప స్వరాల పేరుతో ఫిబ్రవరి 24న ఒంగోలులో రాష్ట్రస్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, గాయకుడు మర్రి కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాయకులకు అల్పాహారం, భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. సీవీఎన్ రీడింగ్ రూంలో ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 5 వేలు, రూ. 3 వేలు వరుస బహుమతులుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ 9603478178 ద్వారా సంప్రదించాలని కోరారు.

నిరుపేద విద్యార్థినికి సాయం



విద్యార్థిని తల్లి జరీనా బేగంకు సాయం అందజేస్తున్న షేక్ మహబూబ్

ఒంగోలు టౌన్: పేదరికం కారణంగా ఎవరి చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశ్యంతో నిరుపేద విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ తరఫు నిరంతర సాయం అందజేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని సత్యనారాయణ పురానికి చెందిన నిరుపేద విద్యార్థిని షేక్ ఫిజా బేగం కాలేజీ ఫీజు కోసం 10వేల రుపాయలను తల్లి జరీనా బేగంకు అందచేశారు. నిరుపేద విద్యార్థులకు సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, బహుజన ఉద్యోగులు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాలార్, గొల్లపూడి రవి కుమార్, నత్తల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అందరికీ అండగా జగనన్న ఆరోగ్య సురక్ష



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న మద్దిపాడు పీహెచ్‌సీ ఆప్తాల్మిక్ ఆఫీసర్

మద్దిపాడు: మండలంలోని బసవన్న పాలెంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2ను ప్రజలు భారీగా వినియోగించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 305 మంది పరీక్షలు చేయించుకున్నారు. కీళ్ల నొప్పులు హృద్రోగ సమస్యలు ఉన్నవారు, కంటి పరీక్షలు చేయించుకునే వారు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టు డాక్టర్‌లను ఏర్పాటు చేయడంతో ఎక్కువ సంఖ్యలో రోగులు పాల్గొన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. రోగనిర్ధారణ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకోగా పలువురికి కళ్ల జోళ్లు రాశారు. అవి ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. అవసరమైన వారికి కంటి చికిత్సకు గుంటూరు శంకర నేత్రాలయలో చికిత్స చేయించనున్నట్లు ఆప్తాల్మిక్ అధికారి తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్‌లు సుస్మిత, డాక్టర్ వసంత, డాక్టర్ సృజని, పీహెచ్‌సీ డాక్టర్‌లు డాక్టర్ వినీల, డాక్టర్ ఆనందమోహన్, ఆప్తాల్మిక్ అధికారి జయరాజ్, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఎంఎల్ హెచ్‌పీలు ఏఎన్‌ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మడనూరు (కొత్తపట్నం): గ్రామీణ ప్రాంతంలో జనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టిందని ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య అన్నారు. మడనూరులో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం మీద ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసి కొచ్చిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టడం వలన అనేక మందికి ఆరోగ్యం బాగుపడిందన్నారు. మెడికల్ క్యాంప్‌లో 351 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేశారు. ఎంఎల్ హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.



మడనూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లును పంపిణీ చేస్తున్న బాలచెన్నయ్య, శివపార్వతి

ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి



కొత్తపట్నం: మాట్లాడుతున్న మండల ఉపాధ్యక్షురాలు ఉమమహేశ్వరి

కొత్తపట్నం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ఉపాధ్యక్షురాలు తాత ఉమామహేశ్వరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పదో సర్వసభ్య సమావేశాన్ని ఉమామహేశ్వరి అధ్యక్షత నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన నిధులు వెనక్కు పోకుండా పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారిందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహించి నియోజకవర్గ స్థాయిలో మండలంలో ప్రథమ బహుమతులు సాధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు వలన రూ.5 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన నిధులతో ఇంటింటికీ ట్యాప్‌లు, బోర్లు, పైపు లైన్లు వేస్తున్నామన్నారు. మూడో విడత రూ.8.12 కోట్లు నిధులు మంజూరయ్యాయని అందులో పనులు జరగుతున్నాయన్నారు. వ్యవసాయ శాఖ ఏవో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌లో 331 క్వింటాళ్ల ఎర్ర, తెల్ల జొన్న సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేశామన్నారు. వెబ్‌ల్యాండ్‌లో లేని పేర్లను కూడా రైతు భరోసా కోసం జాబితా తయారు చేశామని వివరించారు. ఎంఈవో–2 పద్మావతి మాట్లాడుతూ మండలంలో 52 ప్రభుత్వ పాఠశాలలున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. గోరు ముద్ద, ట్యాప్‌ల పంపిణీ, జగనన్న విద్యా కానుక వంటి పథకాలు అమలు చేసి విద్యను ప్రోత్సహించిందన్నారు. డాక్టర్ వైష్ణవి, హౌసింగ్ ఏఈ అన్నం నాంచార్లరెడ్డి, పీఆర్ ఏఈ శేషగిరావు, హార్టికల్చర్ హెచ్‌వో తేజ, ఆషా, అనూష, అనురాధ అధికారులు పాల్గొన్నారు.

ఏపీ సిటీ ఎస్సీ వెల్ఫేర్ డైరీ ఆవిష్కరణ



2024 డైరీ ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఒంగోలు సిటీ: సేల్స్ టాక్స్ కార్యాలయంలో ఏపీ సిటీ ఎస్సీ వెల్ఫేర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఏపీ సిటీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పి.మల్లికార్జునరావు అధ్యక్షతన 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. సర్కిల్–1 దుంప ఝాన్సీ, సర్కిల్–2 సోమసుందర ప్రసాద్, డీసీటీఓలు సుబ్బారావు, ఏడుకొండలు, శ్రీనివాసరావు, సుధాకర్, ఏసీటీఓలు కొండలరావు, విజయలక్ష్మి, కొప్పోలు సుధాకర్, పెద్దమ్మాయి, సరోజినీ దేవి, నరసింహారావు, ధారా సుధాకర్‌రావు, పి.అంజయ్య, ప్రియాంక, తిమోతి, శేషుమణి, వనలత పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

కొత్తపట్నం: ఎటువంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యం సీసాలను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. అల్లూరు గ్రామానికి చెందిన యడ్లూరి పిచ్చియ్య తను నివాసంలో మద్యం సీసాలను గోతాంలో పెట్టుకుని అమ్ముతుండగా ఎస్సై బి.సాంబశివరావు తమ సిబ్బందితో వెళ్లారు. గోతంలో ఉన్న కింగ్‌స్‌వెల్ 180 ఎంఎల్ 8 సీసాలు, దారుహీసీ 3 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

త్యాగరాజ స్వామి కారణజన్ముడు



త్యాగరాజు ఆరాధన ఉత్సవాల్లో ట్రాఫిక్ డీఎస్పీ విక్రం శ్రీనివాసరావు

ఒంగోలు మెట్రో: దేశం గర్వించదగ్గ ప్రముఖ వాగ్గేయకారుడు నాదయోగి త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ త్యాగరాజ విగ్రహానికి డీఎస్పీ విక్రమ శ్రీనివాసరావు మంగళవారం పుష్ప మాలలు సమర్పించారు. త్యాగయ్య సంగీతంలోని రాగ తాళాలను భగవన్నామస్మరణకే వినియోగించారన్నారు. నాద యోగిగా ప్రసిద్ధి చెందారని, ప్రత్యేకించి తన కీర్తనల ద్వారా తెలుగు భాషకు ఆనాడే వెలుగునిచ్చి కారణజన్ముడు త్యాగయ్య అని కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి పితామహుడిగా పేరుగాంచిన త్యాగరాజుకు దేశమంతటా ఆదరణ ఉందని నేటితరం దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ శ్రీనివాసరావును నిర్వాహకులు సత్కరించారు. వివిధ సంస్థల ప్రతినిధులు మిడసల మల్లికార్జున రావు, రాఘవులు, సింగంశెట్టి శివరామకృష్ణ, మా మూర్తి, అనుముల మహేంద్ర కుమార్, మారుతీ భాస్కర శర్మ త్యాగరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు.

వృద్ధురాలికి ఆర్థిక సాయం

ఒంగోలు అర్బన్: స్థానిక దత్తాత్రేయ కాలనీకి చెందిన మంగమ్మ అనే వృద్ధురాలికి సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్టు సభ్యులు మంగళవారం రూ.10,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు కార్యదర్శి సర్దార్‌బాష మాట్లాడుతూ మంగమ్మ అనారోగ్యంతో నడవలేని స్థితిలో తిండికి కూడా జరగలేని పరిస్థితి ఉందని ఆ విషయం తమ దృష్టికి రాగానే సునీత అనే దాత సహకారంతో ఆర్థిక సహాయం నిత్యావసరాలు అందించామన్నారు. అదే దాత సహాయంతో ప్రతి నెల వృద్ధురాలికి నెలకు పింఛన్‌లా రూ.4వేలు అందచేస్తామని తెలిపారు. దీనిలో ట్రస్టు సభ్యులు మారెళ్ల సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఫ్యామిలీ ఫెస్ట్



తల్లుల పాదాలకు వందనం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు: స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ తల్లిదండ్రుల గొప్పతనం, వారిని గౌరవించడం గురించి చిన్నతనం నుంచే చిన్నారుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల పాదాలను విద్యార్థులు కడిగి పాదపూజ చేయగా వారిని ఆశీర్వదించారు. తల్లిదండ్రులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌ఐ అనిల్, సమన్వయకర్త శ్రీనివాసరావు, డీన్ శేషయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే బాపూజీకి నివాళి



మహాత్ముడికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు



జిల్లా గ్రంథాలయంలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న సిబ్బంది

ఒంగోలు టౌన్: లౌకికత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణే మతసామరస్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అవుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. జాతిపిత గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని బాపూజీ మార్కెట్ వద్దగల మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం , ప్రజాస్వామ్యం కోసం గాంధీజీ చేసిన సేవలన జీర్ణించుకోలేకనే మతోన్మాద గాడ్సే తుపాకీతో కాల్చి హత్య చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు లొంగిపోయిన ఆర్‌ఎస్ఎస్ ఈ దారుణానికి పాల్పడిందన్నారు. గాడ్సే సిద్ధాంతానికి జై కొట్టే వారే దేశంలో గత దశాబ్ద కాలంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, 2024లో మళ్లీ అధికారం కై వసం చేసుకునేందుకు మతరాజకీయాలతో దేశంలో విద్వేషాలను రాజేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కంకణాల ఆంజనేయులు, జీవీ కొండారెడ్డి, గంటనపల్లి శ్రీనివాసులు, వి.బాలకోటయ్య, సయ్యద్ హుసేన్, టి.మహేష్, తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతిపిత ఆశయాలను కొనసాగిద్దాం

దేశ స్వాతంత్ర్యం కోసం అవిరళ పోరాటం చేసిన జాతిపిత గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య అన్నారు. జిల్లా గ్రంథాలయంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని నిర్వహించారు. ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, కె.సంపూర్ణమ్మ, కృష్ణవేణి, వై.మృదుల్, అనిల్ కుమార్, జి.శాంసన్ , సందీప్, ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

చీమకుర్తి: సంతనూతలపాడు బస్టాండ్‌తో పాటు ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద మంగళవారం వాసవీక్లబ్, మహిళాక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. గాంధీ మహాత్ముడు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మార్టర్స్ డే వేడుకల్లో వాసవీ, మహిళాక్లబ్ అధ్యక్షులు వేమూరి శేషారావు, చలువాది చంద్రావతితో పాటు రెండు క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ: ఒంగోలు కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి సూపర్‌బజారు చైర్మన్ తాతా బద్రీనాథ్, పాలకవర్గ సభ్యులు పూలమాలలు సమర్పించి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. మేనేజింగ్ డైరెక్టరు జి.కుమార్, పాలకవర్గ సభ్యులు బి.శంకరరెడ్డి, వి.మురళి పాల్గొన్నారు.

కోవిడ్ అమరవీరులకు శ్రద్ధాంజలి

ఒంగోలు టౌన్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని కోవిడ్ రోగులకు వైద్య సేవలను అందిస్తూ ప్రాణాలను అర్పించిన వైద్యుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ మహాత్ముడి వర్ధంతిని దేశం మొత్తం కోవిడ్ అమర వైద్యుల దినోత్సవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఐఎంఏ సీనియర్ సభ్యులు డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ విద్యాశంకర్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జయశేఖర్, జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కమల, డాక్టర్ స్వాతి సందీప్, సమన్వయకర్త డాక్టర్ జాలాది మణిబాబు, తదితరులు అమరులకు నివాళులర్పించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎంఏ వైద్యులు



గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తున్న చైర్మన్ తాతా బద్రీనాథ్, పాలకవర్గ సభ్యులు

వీరాంజనేయ స్వామికి శచీదేవి పూజలు

ఒంగోలు మెట్రో: స్థానిక కేశవ స్వామి పేటలో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రదోషకాలంలో మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపాలు వెలిగించి నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి, సింధూరంతో ఆకు పూజను నిర్వహించి స్వామి మంగళహారతులు ఇచ్చారు. దేవస్థానం మాజీ చైర్మన్ వీరాంజనేయులు రెడ్డి మాజీ కమిటీ సభ్యులు కోటా రాంబాబు శెట్టి దేవస్థాన సలహాదారులు అజీజ్ పాల్గొన్నారు.



వీరాంజనేయ స్వామి పూజలో బాలినేని శచీదేవి

ఆక్రమణల తొలగింపునకు అనుకూలత

కొత్తపట్నం: రోడ్డును వెడల్పు చేయటానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆక్రమణదారులు స్వచ్ఛందగా ముందుకొచ్చారు. రోడ్డుకు మీకు ఎంత కావాలో అంత తీసుకోండి, గోడలు ఎంత పగల కొడతారో అంత పగలు కొట్టండి అని సహకరిస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ నిధుల నుంచి రూ.2.75 కోట్లతో మార్కెట్ యార్డ్ నుంచి కె.పల్లెపాలెం వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి గ్రామస్తుల సహకరిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు వంటి వాహనాలు పెరిగినా రోడ్డు విస్తీర్ణం ఇప్పటిదాకా జరగలేదు. ప్రస్తుతం రోడ్డు వేసిన తరువాత రోడ్డుకు ఇవైపులా మార్జిన్ కావాల్సి ఉంది. ఒంగోలు నంచి కొత్తపట్నం వైపు నిత్యం వేలాది వాహనాలు తిరుగుతంటాయి. మోటుమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, గమళ్ళపాలెం, వజ్జిరెడ్డిపాలెం, ఈతముక్కల గ్రామాల నుంచి కొత్తపట్నం వైపు కూడా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రోడ్డు వెడల్పు అందరికీ ఉపయోగపడనుంది.

విద్యా సంస్థల బస్సు డ్రైవర్లకు అవగాహన

ఒంగోలు: విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు, అటెండెంట్లకు రవాణాశాఖ ఉప కమిషనర్ ఆర్.సుశీల మంగళవారం తన కార్యాలయంలో అవగాహన కల్పించారు. పిల్లలను వారి ఇంటి నుంచి స్కూలు , కాలేజీల గమ్య స్థానం చేర్చునపుడు, స్కూలు, కాలేజీల నుంచి ఇంటికి తీసుకువెళ్లేటప్పుడు డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇతర రికార్డులన్నీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లు, బస్సు అటెండెంట్లు పాల్గొనగా వారికి ఎంవీఐ అధికారులు కె.రామచంద్రరావు, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు , ఇతర రవాణాశాఖ సిబ్బంది, రోడ్డు సేఫ్టీ ఎస్సై తదితరులు అవగాహన కల్పించారు.